నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 17 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 17, 2023
RAJANNA SIRCILLA
పేజీలు : 12
PAGES


## కరీంనగర్ గడ్డకు
# నేడు గులాబీబాస్



కరీంనగర్ జిల్లాకేంద్రంలోని ఎస్సారార్ కళాశాల మైదానంలో సిద్ధమైన ప్రజా ఆశీర్వాద సభా వేదిక

- కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సిద్ధమైన సభా వేదికలు
- ఆయాచోట్ల పూర్తయిన ఏర్పాట్లు
- సమరోత్సాహంలో బీఆర్ఎస్ శ్రేణులు
- భారీ జన సమీకరణకు సన్నాహాలు

2లో..

బీఆర్ఎస్ అధినేత, ప్రగతిప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ నేడు కరీంనగర్ గడ్డకు రాబోతున్నారు. శుక్రవారం కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభలకు హాజరై, దిశానిర్దేశం చేయనున్నారు. గులాబీ శ్రేణుల్లో ఉత్సాహం నింపడంతోపాటు ఎన్నికలపై ప్రజలను చైతన్యం చేయనున్నారు. గత పాలనలో పడ్డ బాధలు, స్వరాష్ట్రంలో సాధించిన విజయాలను కండ్లముందుంచనున్నారు. అలాగే ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా.. అక్కరకురాని పార్టీలకు ఓటు వేసినా జరిగే నష్టాన్ని వివరించనున్నారు. నగరం, పత్తికుంటపల్లి, జమ్మికుంటలో సభా వేదికలు సిద్ధం కాగా, ఆయాచోట్ల అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థులు సభలను విజయవంతం చేసే పనిలో తలమునకలయ్యారు.

- కరీంనగర్, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)

### నేటి ప్రజా ఆశీర్వాద సభలు

**నియోజకవర్గం :** కరీంనగర్
వేదిక : ఎస్సారార్ కళాశాల మైదానం

**నియోజకవర్గం :** చొప్పదండి
వేదిక : గంగాధర మండలం మధురానగర్ శివారులోని పత్తికుంటపల్లి

**నియోజకవర్గం :** హుజూరాబాద్
వేదిక : జమ్మికుంట పట్టణంలోని డిగ్రీ కళాశాల మైదానం

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కాట్లేసినట్టే..

- అభివృద్ధిని చూసి మద్దతివ్వండి
- కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలి
- చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- నూకలమర్రిలో బీఆర్ఎస్ వేములవాడ అభ్యర్థి చల్మెడతో కలిసి ప్రచారం

12లో..



వేములవాడ రూరల్: నూకలమర్రిలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, చిత్రంలో చల్మెడ లక్ష్మీనరసింహారావు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ వేములవాడ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్మెడ లక్ష్మీనరసింహారావు

నమస్తే ఇంటర్వ్యూ
INTERVIEW

11లో..

## ఆశతో కాదు
# ఆశయంతో వచ్చిన

నేను ఈ గడ్డ బిడ్డను.. మీ సేవకుడిని

ఈ ప్రాంతం గురించి నాకు పూర్తిగా తెలుసు

ఇక్కడి యువత ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నదే నా సంకల్పం

అందుకే విద్యా, వైద్య సేవలతో ప్రజల మధ్యే ఉన్న

ఏములాడ రాజన్న దయతో బీఆర్ఎస్ అభ్యర్థిగా మీ ముందున్న

ఆశీర్వదించండి.. మరింత అభివృద్ధి చేస్త

కేటీఆర్ దత్తత హామీ వరంలాంటిది

వారంటీలేని పార్టీ గ్యారంటీలను నమ్మొద్దు

'నమస్తే' ప్రత్యేక ఇంటర్వ్యూలో వేములవాడ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

'నేను ఈ గడ్డ బిడ్డనే. మాది మల్కపేట. ఇక్కడే పుట్టి పెరిగినోన్ని. ఈ ప్రాంతం గురించి, ఇక్కడి ప్రజల గురించి నాకు పూర్తిగా తెలుసు. ఈ ప్రాంత పిల్లలు, యువతీ యువకులు ఉన్నత శిఖరాలకు ఎదగాలన్నది నా లక్ష్యం. అందుకే విద్యా, వైద్య సేవలతో ఎల్లప్పుడూ ప్రజల మధ్యనే ఉన్న. మా అమ్మ జానకీదేవి పేరిట మా ఊరిలో ₹2 కోట్లతో ఆధునిక పాఠశాల కట్టించిన. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్న. ఈ సేవలను నిరంతరం కొనసాగిస్త. ఆశతో కాదు, ప్రజలకు ఇంకా సేవ చేయాలనే ఆశయంతో వచ్చిన. ఎములాడ రాజన్న దయతో మీ ముందున్న. నన్ను ఆశీర్వదించండి. మరింత అభివృద్ధి చేస్త' అని వేములవాడ అసెంబ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు విజ్ఞప్తి చేశారు. గురువారం ఆయన 'నమస్తే తెలంగాణ'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఎక్కడికి వెళ్లినా ప్రజా స్పందన బాగున్నదని, తనను గెలిపిస్తే వేములవాడను దత్తత తీసుకుంటానని మంత్రి కేటీఆర్ ఇచ్చిన హామీ వరంలాంటిందనని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి కండ్ల ముందే కనిపిస్తున్నదని, ప్రజలు తప్పకుండా దీవిస్తారన్న నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్ష పార్టీల మాటలు అంతా బూటకమని, వారంటీ లేని పార్టీ గ్యారంటీలను నమ్మవద్దని సూచించారు.

- రాజన్న సిరిసిల్ల, నవంబర్ 16 (నమస్తే తెలంగాణ)



శంకరపట్నం: ఇప్పలపల్లిలో వృద్ధుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్

## పేదల బతుకులు మార్చే
# పార్టీ బీఆర్ఎస్

- ఎన్నికల్లో కాంగ్రెస్ పన్నాగాలకు మోసపోవద్దు
- మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్

12లో..

# రామన్న రుణం తీర్చుకుందాం

- భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- సిరిసిల్ల ప్రజల గౌరవాన్ని పెంచిన మంత్రి కేటీఆర్
- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు
- కేటీఆర్‌కు మద్దతుగా సిరిసిల్ల బీసీ సంక్షేమ సంఘం ఏకగ్రీవ తీర్మానం

..2లో

## ఎన్నికలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ఎన్నికల పోలీస్ పరిశీలకురాలు ఐపీఎస్ వినీతసాహు

..12లో